ఆంధ్ర సారస్వత పరిషత్తు

నిజాం రాజ్యం, హైదరాబాద్ సంస్థాన ప్రజల్లో తెలుగు భాషపై అభిమానాన్ని పెంపొందించే లక్ష్యంతో 'ఆంధ్ర సారస్వత పరిషత్' ఏర్పడింది. ఆంధ్ర మహాసభ సాంస్కృతిక సాహిత్య సంకల్పాల నుంచి దూరమై రాజకీయ వేదికగా ఎదుగుతున్న తరుణంలో ఈ పరిషత్ ఆవిర్భావం ఆవశ్యకమైంది. ఆధునిక తెలంగాణా చరిత్రలో ఇది ఒక సువర్ణాధ్యాయం.

ఆంధ్ర సారస్వత పరిషత్ 1943, మే 26న ప్రారంభమైంది. అయితే దీని ఆవిర్భావానికి అంకురం మాత్రం 1942 నాటి ధర్మవరం ఆంధ్ర మహాసభలో జరిగింది. బూర్గుల రంగనాథరావు, భాస్కరభట్ల కృష్ణారావు సమావేశ కర్తలుగా, 'లోకనంది' శంకర నారాయణరావు అధ్యక్షులుగా సారస్వత పరిషత్ స్థాపన జరిగింది. తొలి దశలో పరిషత్ గోల్కొండ పత్రిక కార్యాలయం కేంద్రంగా పని చేసింది.

పరిషత్ ఆదర్శాలు :
ఉత్తమ గ్రంథాల్ని ప్రచురించడం
సారస్వత అనుబంధ శాఖల్ని స్థాపించడం
రచయితల్ని, వారి రచనల్ని ప్రోత్సహించడం
పలు సంస్థల తోడ్పాటుతో సాహిత్యాభివృద్ధికి కృషి చేయడం
పారిభాషిక మాండలిక పదకోశాల్ని తయారు చేయడం
ప్రాచీన సాహిత్యం, తదితర విశేషాల్ని సేకరించడం
సభలు, సమ్మేళనాలను నిర్వహించి చైతన్యం రగిలించడం

ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో అనేక పాఠశాలలు ప్రారంభమయ్యాయి. తెలుగులో ప్రాథమిక, విశారద, ప్రవేశ వంటి పరీక్షలను నిర్వహించింది. అలాగే, 1965లో ఒక ప్రాచ్య కళాశాలను ఏర్పాటు చేసింది. అనంతరం కాలంలో తెలుగు పండిత్ శిక్షణ కళాశాలను కూడా స్థాపించింది.

ఆంధ్ర సారస్వత పరిషత్‌కు 1973లో రజతోత్సవాలు జరిగాయి. 1994లో జరిగిన స్వర్ణోత్సవాలను అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.